# సత్యపథము

# SATYAPATHAMU

**మచ్చిత్త మద్గత ప్రాణా:**
**బోధయంతి పరస్పరం**

\- **భగవద్గీత**


| | | |
|---|---|---|
| అధ్యాత్మిక | దీపావళి సంచిక | సంపుటి 26 |
| త్రైమాసిక పత్రిక | 2021 | సంచిక 4 |

# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 1. | Editorial | Vidyadhar Joshi | 1 |
| 2. | Spiritual Training Through Yogic Transmission | Pujya Sri Ramchandraji Maharaj | 3 |
| 3. | Commentary on Prayer | Sri K.C.Narayana | 7 |
| 4. | పరిపూర్ణ స్థితికి దారి చూపు రాజయోగము | పూజ్య శ్రీ రామచంద్రజీ మహారాజ్ | 17 |
| 5. | ఆధ్యాత్మిక పురోగతికి తోడ్పడు ముఖ్యాంశములు | శ్రీ కే. సి. నారాయణ | 21 |



**సంపాదకవర్గము**

డా.కె.మాధవ

శ్రీ విద్యాధర్ జోషి

శ్రీ జి.కొండారెడ్డి

**పత్రిక చిరునామా**

శ్రీరామచంద్ర చైతన్య స్రవంతి

లక్ష్మీ ప్లాజా, 5వ అంతస్తు

షెనాయ్ నర్సింగ్ హోమ్ ప్రక్కన,

ఎంట్రెన్చ్మెంట్ రోడ్, ఈస్ట్ మారేడ్ పల్లి,

సికింద్రాబాద్ – 500 026

Published by:

**SRI RAMCHANDRA PUBLISHERS**

LAXMI PLAZA, 4TH Floor, Besides Shenoy Nursing Home,

Entrenchment Road, East Marredpally,

SECUNDERABAD-500 026.

# 1. EDITORIAL

Dear Brethren,

On the occasion of Deepavali, I wish to bring to light an important point of our system highlighted by Pujya Babuji Maharaj himself in a heart to heart conversation with abhyasis which has been published as "Seena ba Seena".

When we are making a sincere attempt to do our sadhana, all earnest abhyasis feel the struggle within. The war between the higher tendencies and lower tendencies is within. Pujya Babuji Maharaj calls the good tendencies as "sur" and "evil" tendencies as "asur". The "Sur" as well as the "Asur" is within. How should the asura within be vanquished for once and all? Pujya Babuji Maharaj gives the solution as follows. "**If a higher thought gets rooted in the heart, it will pull towards itself because that thing produces attraction. Why? Power is present in you and it creates attraction. As a result you benefit from it.**" Rather than directly confronting the lower tendencies, we should turn our attention towards getting deep rooted in higher thought. The "asur" is weakened and eventually vanquished thus by strengthening the "sur" or the higher thought in us. He says, "**We need to infuse the thought of Divinity in the subconscious mind which will help us join with That, and this is essential for union**

**or yoga. We should hold such deep thought in our subconscious that it permits no other thought.**"

Regular, sincere and earnest practice of meditation on Divine Light is thus the way to get the thought of Divinity rooted in our heart.

With hopes that we all win the war over the asura within, wishing you all a very happy deepavali.

Pranams
vidyadhar

# 2. SPIRITUAL TRAINING THROUGH YOGIC TRANSMISSION

- **Pujya Sri Ramchandraji Maharaj**

By the grace of my Master I shall try to reveal a great secret, or a mystery, which the people in general do not know. It is a great wonder when a great personality like Lord Krishna, Swami Vivekananda or my Master changes the entire course of a man's life. How is this done? Some sceptics may say it is after all due to the person who wanted to change himself, and the Master or Guru was the cause merely for name's sake. If Lord Krishna had such power why did he not change the heart of Duryodhana instead of bringing about the battle of Kurukshetra? They may also quote many stories wherein somebody taking a worthless person or even a lifeless object as a guide has become a great saint. But this need not hinder us in trying to find out the reality, because God's ways are mysterious. Some are deluded by their own thinking and some are illumined by Divine Grace.

If the question as to from whom Lord Krishna got light is put to me, my answer would be that He is Self-luminous. But then this need not mislead the enquirer that he too is self-luminous and everyone else is also such, and there is an end to all enquiry. Logical speculations are no substitutes for the cravings of the

heart. The heart is not satisfied even if the logic stops dead in some blind alley.

*Pranahuti* is effected through the power of will which is always effective. If a trainer in spirituality exerts his will to mould the mind of the trainee it will bring effective and excellent results. Many swamijis, who start the profession of gurudom as soon as they put on the ochre-coloured uniform, complain that although their *shishyas* (disciples) listen to them with interest, yet they remain as crooked as the tail of a dog. The reason is obvious. Either the swamiji does not exert his will or he has got no power. The teachers prescribe many laborious and brain-taxing practices and leave their disciples to their own fate. Neither does the teacher know the result of the methods nor does the disciple care to use his discrimination. The result is internal grossness, dullness of the intellect and loss of freedom on the part of the disciples, and corruption, degradation and moral turpitude on the part of gurus, who are very conscious of only their right to teach, but quite unmindful of their duties and responsibilities towards their disciples.

The worthy trainer with the power of yogic transmission weakens the lower tendencies of the mind of the trainee, and sows the seed of Divine light in the inner most core of the

*abhyasi's* heart. In this process the trainer uses his own will-force which has the Divine Infinite power at its back. In a way he is conscious of That and he just focuses It through the lens of his own will upon the heart of the trainee. The trainee may not feel anything at the beginning. The reason is that he is accustomed to feel only through the senses, and the Divine power is beyond senses. After some time, however, he may feel the results of such transmission, which also are in the form of subtle changes of the workings of his vital parts and of the tendencies of his mind.

A crude analogy of this process may be found in mesmerism and hypnotism whose results are contrary to those of *Pranahuti*. In these baser arts the hypnotiser uses his will-force with the backing of material power. And the will of the hypnotised person is weakened, and he finds himself dull and heavy hearted after he wakes up from the hypnotic trance. A disease may be cured, or a particular tendency of mind may be suppressed to some extent, depending upon the power of the hypnotiser and the submission of the hypnotised. But the effect does not last long. The hypnotic power is developed by some intense mental and physical practices using material things or mental images as objects of concentration. These practices often lead one to mental deformity or insanity, and sometimes even physical

deformities will be the result. A successful practice, after a long time, may however result at the most in the gain of some material power which is limited, and useful only for the gratification of some kinds of desires as long as it lasts.

By now the reader might have come to the obvious conclusion that the power of *Pranahuti* is a Divine Power working through the channel of pure mind. How is the mind purified? How does it get connected with the Divine Power? The simple answer is that these happen when the thought is linked up with God permanently. Again, how is one to link up his thought with God permanently? Many answers have been given to it. But the secret which bubbles up from the bottom of my heart is that it is my Master who does it, who did it, and who is doing it. When I saw my Master my heart was filled up with his light. And I started to remember him constantly as my Lord, my Master and my Soul. May all true seekers find him. Amen!

* * *

# 3. Commentary on Prayer

**Sri K.C.Narayana**

It had been my experience that several persons who were informed of the system of the Sri Ram Chandra's Raja Yoga telling me that they are not yet prepared for it and that unless they purify themselves they cannot start any sadhana. They also told me that they would come after making themselves deserving for such method. It is very amusing, and as Rev. Babuji said these persons want to complete their graduation before starting to learn A B C. This is one type of egoism. There are few others who say that they do not deserve to come to this path as they are hopeless sinners and are not prepared to pollute the atmosphere in the satsang. This is another type of ego which requires to be cleansed. There are a few others who join the system and then tell that they are hopeless individuals and do not deserve to be here and go on pitying themselves. This is yet another type of egoism. There are a few others who told me that there is lot of time to think about this and this can be taken up after retirement from active life or service. This is all because there is no clear cut idea about the life itself and the goal they are seeking.

For majority of the people the purpose of life is very vague and most of the time the question perhaps never arises. This is

because from almost 6 months old the child is told about the various rhymes and songs starting with the imbecile recitation of 'baba black sheep, have you any wool'. We are told to learn by rote several nonsensical things which have no value for life as such. The so called education that we are getting imparted is nothing but the capacity for addition, subtraction, multiplication and division of information which might help us in enabling us perform skills required for a social life. These are not educts but only adds on. Real education should mean educing some thing from within. That Divine resides in the heart of all and that it can be realized and we can live in harmony with it performing our social and divine responsibilities is totally forgotten. The technical skills we develop, even animals and birds have. The birds build their nests, the dogs trace out thieves. These skills if necessary should be learnt by us but they are not the real ones we should educe. The divine resource we have within has to be more exploited than the animal and human resources which we are trying to harness for the material prosperity of some one whom we serve or asked to serve. The traditional lullabies and divine stories told to the children are totally forgotten and our children are being taught songs and poetry which do not carry any morals. The Aesop's fables and Panchatantra stories are almost forgotten and in their place we have Riche Rich, Top Cats engaging the attention of our children. This lack of direction at

the childhood is the root cause of lack of meaning in life that one ponders later in life and being confused gets lost in the maze of sensuous delusions and sensory illusions. The goal of life has to be imparted early in life. On the contrary the children are being taught to be 'first' in the studies, first in play and first even in eating! It is very unfortunate that comparison and competition which surely promote jealousy, greed and hatred are being taught to us from early childhood, instead of harmony and good will to others. This is the seed for the degeneration of the present day values of life. Human civilization would not have advanced to the extent to which it has if cooperation and goodwill were not the values advocated in earlier days. The ethical values of our earlier generations so carefully nurtured and preserved are losing their ground and today the words are 'kill', 'fire', 'envy'. To what levels we have sunk one can estimate for oneself. Porn and Violence are being taught from the beginnings of life and the modern media (thanks to our great advances in audio visual fields) and advertising are doing irreparable damage to human civility and culture. The funniest part of it is, these are being used to, what we are told, preserve our culture and tradition. The need of the day is to know the goal of human life.

The prayer of the system of Rajayoga of Sri Ram Chandra starts with a clear statement that "O Master! Thou art the real goal of human life". That means the goals set by our schools and colleges which are totally geared to economic worth of the individual by harnessing his human and animal resources is not the goal that one should set for himself. The Artha (economic) and Kama (pleasures and luxuries) are not the goals that are worth striving for. They become available anyway according to ones own capacities. The craze (greed) of every parent to see his/her offspring becomes an IIT engineer or an M.B.B.S., from National Institutes, though one knows pretty well is not likely to materialize however much they may try for it with all the home works and tutors and tutorials, is something that is amazing. There is no basic awareness that the potentialities differ. Greed has overtaken their common sense and the children are put to enormous but avoidable suffering. These values taught from the early childhood have so overtaken us we do not know of any other value. Life is just not earning livelihood. It has other purposes to serve. The need for satisfaction of animal needs (Kama), the need for earning money to satisfy our wants and needs (artha) are secondary to the means through which these are sought to be satisfied. The means should be Dharma and not Adharma. Today any means is good enough for achieving the satisfaction of kama and artha. That is where the dissatisfaction

starts. Therefore, are the arisal of conflict and disharmony. This lopsided approach to life should give place to the holistic way of life. Dharma is not what Manu has stated or any other modern Manu has stated. To be balanced under all circumstances is Dharma. To be in tune with Nature is Dharma, to maintain ecological balance is Dharma, to give respect to all beings and existences is Dharma, understanding the temporariness of life and living according to the principle 'let us leave the World a bit better than what it was when we started life' is Dharma. To know the Master as the Goal means not to search for some God in far off heavens, but to feel Him in the caves of the Heart directing us every moment towards harmony which is personal, social and trans-personal lives. There are several social values developed over a period of time with the advancement of human civilization. Fraternal love is one such. But carried to the extremes without reference to the God's wishes can be ruinous. While the fraternal love has been rewarded in the case of Laxmana and Bharata because it meant good for all, in the case of Kumbhakarna this was not so and he was punished. Between God (good for all) and individual's satisfaction, God should be preferred. Similarly loyalty to the friend (Karna's dedication to Dhuryodhana as against the will of God), loyalty to the King (in the case of Krupa, Drona as against the side of God), Satya vratatva (in the case of Bhishma as against the side of God) all

got doomed. Krishna was only pleading for somehow adjusting among the brothers and not go in for war. He was seeking peace in the name of their values of life the great warriors of the day of Mahabharat, these persons erred badly and therefore perished. To live and to love all is the meaning of life. This is best expressed by the Master as "Mould your living so as to rouse a feeling of love and piety in others". Such is the goal we should have and then only we feel our oneness of being with the Master realized. After all this universe is a material manifestation of the Divine, which requires to be loved and enjoyed. That is bliss, that is happiness, that is peace. It is our individual identity that makes us separate from the Universe. This identity is an illusion. There are no individual existences, all are interdependent beings. Whenever the individual tries to extricate from the interdependency, he becomes a Titan or an Asura. Titans and Asuras never were capable of such severance and ultimately they had to perish. Their values which are now borrowed in the name of independence of individuals both women as well as men is false and there is need to submit ourselves to the Divine or the Master so that our lives are happy and we make others happy.

What is it that prevents us from yielding to the Divine. It is our self-centredness and concern for ourselves. When Swartha overtakes Parartha problems of life get complicated. True it is

that there are basic instincts like Kama and Krodha. There are also Lobha, Moha and Ahankar which are our own creation. It is necessary that the latter three are to be minimized if not totally eradicated. The basic instincts of Kama and Krodha are to be moderated. That we are not able to do these is mainly because of the fact that we are slaves for our wishes. Please note the difference between wishes and drives that are mentioned here. Instincts and Drives cannot be got rid off. The process of civilization is nothing but finding sublimation and moderation of the instincts. All the social customs and restrictions are geared towards this end. Acceptance of the fact that we are slaves of our wishes is a must. We always tend to defend all our cravings, wishes and desires as the most natural things we should and can have. This refusal arises mainly because of the Swartha we have. Even to accommodate others points of view happen to be viewed as sacrifice. The word sacrifice is now almost deleted from the Dictionary of individuals. Sri Ram Chandraji Maharaj makes this as the base for the second line of prayer "We are yet but slaves of our wishes putting a bar to advancement". The word 'yet' suggests that we have the hope of getting out of this level of being "slaves of our wishes". It suggests that we want to be obedient to Him and live in happiness. When self interest predominates conflict and disharmony result. When we work for the Divine, harmony alone stands.

The prayer does not end with the awareness of our being 'slaves of our wishe', it also states that we are aware that this position puts us in a handicapped condition and we are not able to advance in our journey. Unless the self is reduced to the nominal level and the interest of the whole of Universe predominates our advancement towards the goal is impeded. The need for Peace or Santhi in the Universe is paramount as compared to the individual Peace or Santhi. Rev. Sri Ram Chandraji Maharaj in his book 'Reality at Dawn' makes this point clear and brushes aside the effort at Universal peace through political institutions and asserts that individual peace alone can lead to Universal peace. Spiritually evolved people alone can live in Peace and the effort should be in that direction. Our being slaves of our wishes (generated by our drives, needs and aspirations) are all barriers to spiritual progress. All that we consider as bad and good are to be given up. This means the total Samskaras are to be washed away. Our incapacity to do that is obvious. Whatever means we adopt (building shrines and temples, arranging for Choultries for pilgrims, performing yagas and yajnas, participating in acts of charity and service, total dedication to the understanding of the real nature of Reality and self) they form samskaras of their own. That is the point stressed by Bhagawan Sri Krishna in the Bhagavad Gita when he states "Sarvadharman parityajya". Karma Yoga, Jnana Yoga and Bhakti Yoga are all useless. It is total

dedication to the Divine and utter consecration of our life to the Divine that leads us out of this helpless state. But then to which Master are we supposed to surrender totally. Is He the Ishta Daivam, is He the Kula Daivam, Is He Agni, Is He Vayu, Is He the Indra? "Kasmai devah havisha videma?" The answer traditionally is either 1.The God behind all Gods or 2. The God of your choice. Neither of this is true. It is that God who is easily accessible, who can understand our problems, the God who was here very much and experienced all that we go through in our lives. It is that One who does not seek from us anything and is willing to part with everything. He has with Him provided we offer ourselves to Him. There is nothing that we can give to Him. The question of offering the yajna phalam to some God does not arise. It is He who gives us. He does the Pranahuti provided we are prepared for receiving the same. Such is the Master we should pray.

The last part of the Prayer of Rev. Ram Chandraji Maharaj states this. It is necessary to understand that the Divine is the driving force of our existence and it is He who directs our ways. Since we think we have our own problems and solutions for our existence there is confrontation and conflict in every aspect of our lives. The moment it is the Divinity that is expressing itself through us dawns, this illusion is gone and we participate in the Divine activity totally and integrally. To think about a Goal in far off

heavens is a tough job. To feel in the core of the heart is natural and real. To meditate on the great deeds performed by the Divine in different geographical locations and try to impress the greatness of such Divine expression leads to conflict amongst religions and faiths. To know Him as the Creator, Sustainer and Destroyer is difficult. To feel Him in our heart is natural and simple. He expresses Himself as the Divine light. A light which is beyond our comprehension but yet real. It is light without luminosity. It is light without being bright. It is natural, soothing and one with us. To such a Divinity (Master) we assert that He is the means and we say "Thou art the only God and power to bring us up to that Stage". The stage of the Master as the Goal in the first line and this stage of total surrender to Him in the last part of the Prayer summarizes the entire sadhana. The prayer therefore should be perennial and the constant remembrance is nothing but being aware of the state of Prayer. "Pray (beg) that you pray (be submissive) and continue to pray (constant remembrance) so that prayer (yielding) may continue" is the correct advice that we can practice and suggest to others for practice.

# 4. పరిపూర్ణస్థితికి దారిచూపు రాజయోగము

**పూజ్య శ్రీ రామచంద్రజీ మహారాజ్**

(25.11.1977న టిన్సుకియా సత్సంగభవనం ప్రారంభసమయాన ఇచ్చిన సందేశము)

టిన్సుకియా కేంద్రంలో ధ్యానమందిరాన్ని ప్రారంభిస్తున్న ఈ పవిత్ర దినాన భారతదేశములోను మరియు విదేశాలలోను, ముఖ్యముగా టిన్సుకియా కేంద్రములోని అభ్యాసీలకు శుభము చేకూర్చవలెనని ప్రార్థించుచున్నాను.

అభ్యాసీలకు నేర్పిన సాధనా విధానములన్నియు వారిని పరిణామదశలో అంతిమస్థాయికి చేర్చునన్న సాధారణ భావము కలిగి ఉందురు. వారి ఆలోచన ఇంతకంటే ముందుకు సాగదు. రాజయోగము మన పద్ధతికి పునాది అని మనము సూచిస్తాము. అదే నిజముకూడ. వారి తలంపు నిగూఢముగా వోక పద్ధతులను అనుసరించుటతో నిలిపివేయబడును. కాని సహజమార్గమునందు ప్రాణాహుతియొక్క ప్రభావము అంతర్వాహినిగా ఉన్నదన్నది వాస్తవమైనప్పటికీ ప్రేమ, భక్తి అన్నవి మరచిపోవడం జరుగుతున్నది. ధ్యానప్రక్రియతోబాటు ఇవికూడ యిక్కడ చోటు చేసుకోవాలన్నది అవశ్యము. అన్ని భాగములను కలబోయవలెనని

వక్కాణించుట నాకు అత్యవసరము. దీని వలన సాధకుడు లక్ష్యమును త్వరగా చేరగలడు. మీలో మీరు ఈ విషయాన్ని ప్రేరేపించుకోవలసిన బాధ్యతమీది. దీనికి సాధనమేమనగా దైవస్మరణ ఎల్లప్పుడూ పోకుండా కాపాడు కొనుటయే. ఈ విధానము వలన మనసు పూర్తిగా అలసిపోతుందని, మహా అయితే ఒక అర్ధదినము మాత్రమే దీనిని నిలుపగలదు అని కొందరందురు. నీవు ఏ పని చేసినా “అది దైవాజ్ఞ అందువల్ల అది నిర్వర్తించుట నా కర్తవ్యము” అనే భావనతో చేసినచో దైవస్మరణ నీకు నిరాటంకముగా కొనసాగుతుంది. దీనివల్ల కలిగే ముఖ్య ప్రయోజనము సంస్కారములు ఏర్పడవు. ఎల్లవేళల దైవస్మరణను నిలుపుకొనుట, దైవమువైపు గాఢ అనుబంధమును కలుగజేసి, ఆయన మీద ప్రేమ పెంపొంది, ఉప్పొంగిపోవు దిశవైపు జేర్చును. తద్వారా భక్తి పరిపూర్ణతను పొందును. అందువల్ల ఈ విధానం అవలంబించుట అత్యవసరము.

ఇక రెండవ అవసరము, మంచి నడవడిక. ఒకరు మనవైపు వేలెత్తి చూపనటువంటి సత్ ప్రవర్తన. మన దైనందిక జీవన విధానము అందరిపట్ల సత్ భావముతో నిష్కపటమై వుండాలి. అలా చేయటం వల్ల, ఆనందాన్ని, సంతోషాన్ని పొందుతాం. వీటి ద్వారా మనలో శాంతి, ఆత్మానందస్థితి

వెల్లివిరుస్తుంది.  దైవ చింతనవల్ల భక్తి, ప్రేమ పెంపొందుతాయి.  ఈ అభివృద్ధి పట్ల అనురాగాన్ని పెంపొందించు కోవటమే మీ పని మరియు  మీ కర్తవ్యము అని నేను ఖచ్చితముగా చెబుతాను. ఇది చేయలేక పోతే, సేవాధర్మంతో మెలిగే అభ్యాసి నెరవేర్చవలసిన వాటిని పొందలేరు, వాటిని నిర్వర్తించనూ లేరు.  దీని ద్వారానే మీ కర్తవ్య విమోచనము పూర్తగును.  మన దృష్టిని మనం అంతర్ముఖంగా త్రిప్పుకొంటూ ఉంటామన్నది మహత్తర సత్యం. దీనిని ఇలా నిర్వర్తించడం వల్ల మనం అదేస్థానంలో, అంటే ఏ చోటినుంచయితే మనకు సారము వచ్చిందో ఆ చోట స్థిరంగా ఉంటాము. అంటే నిజమైన "భాండాగారము' మీద మన ముద్ర వేస్తాము. ఇప్పుడు ఈ విస్తరణ విధానాన్ని పెంపొందించుకొనటం మన చేతుల్లో ఉన్నది.  మనం దేవుని ధ్యానించటం సాధన చేస్తున్నప్పుడే ఈ విస్తరణ విధానం జనిస్తుంది. ఈ ప్రయత్నం మన దృష్టిని మరింత అంతర్ముఖం గావిస్తుంది.  దైవాన్ని పొందుటకు నిజమైన తపన మీలో పెరిగితే విజయం సాధించటానికి అట్టే సమయం పట్టదు. మీరు పరమానందం కొరకు సాగుతుంటే, నేను, మీ తపన గురించీ, నిర్విరామత గురించి చెబుతున్నాను.  కానీ, సోదరులారా! ఈ తపన, నిర్విరామతల్లో లభించే ఆనందం, శాంతిలో పొందలేము.  ఈ నిర్విరామత పెరిగి ఓ స్థాయిని చేరుకొనేటప్పటికి, అది శక్తిస్థాయిని

అధిగమిస్తుంది.      అప్పుడే నిజమైన శాంతి ఆవిర్భవించటం మొదలవుతుంది.

ప్రజలందరికీ ఆధ్యాత్మిక అంతిమ దశల అనుభూతి ఇవ్వాలన్నదే నా ప్రగాఢ వాంఛ. సహజమార్గానికి సంబంధించిన బోధనలన్ని అత్యున్నతమైనవి. ఎందుకంటే, ఇది ఒక వ్యక్తి తాలుకు అంతిమ లక్ష్యాన్ని దృష్టిలోపెట్టుకొని దానిని ఎలా సాధించ వచ్చునో బోధిస్తుంది. అత్యున్నత క్రమానికి చెందిన వాటిలో, ఉన్నతమైనవి సాధించటంకోసం బోధించు విధానములు ఉన్నతమైనవిగా వుండుట అవసరం. దైవసాధనే లక్ష్యంగావించుకొని, మీరంతా నిర్విరామంగా కృషి చేయడం కొనసాగిస్తేనే నాకు నిజమైన శాంతి లభిస్తుంది. నా నిర్విరామత దీనికోసమే! ఈవిధంగా మీరెంత నిర్విరామ కృషి జరిపితే, నాకంత ప్రశాంతత లభిస్తుంది. మీరొక విషయాన్ని విశ్వసించండి! జ్ఞప్తి పెట్టుకోండి! నేను, ప్రజలకు చేసే సేవకు తగిన ప్రతిఫలం నాకు ప్రశాంతత రూపంలో లభించాలంటే, మీరంతా విశ్రాంతిలేకుండా, కృషిచేయడం అనే ఒకేవొక విధానాన్ని అవలంబించాలి. 'దీనికి' సంబంధించిన భావనలో లోతుగా మనం నిమగ్నమైపోదాం!

* * *

# 5. ఆధ్యాత్మిక పురోగతికి తోడ్పడు ముఖ్యాంశములు

(పూజ్య లాలాజీ మహారాజ్ జన్మదినము 17.02.2002న పూజ్య కె.సి.నారాయణ గారు చేసిన ప్రసంగము)

మనకు కలిగే ఆధ్యాత్మిక స్థితులను సొంతము చేసుకుంటూ పయనము సాగించవలసిన అవసరాన్ని గురించి ఎన్ని సార్లు చెప్పుకున్నా తక్కువే అవుతుంది. వాతావరణ కాలుష్యమెటువంటి దంటే, మనధ్యేయాన్ని గూడా మనం మరచిపోతుంటాము అస్తమానం. ఇది మన తప్పు అని చెప్పటానికి లేదు. వాతావరణమలాంటిది. యుగ లక్షణమని కూడా చాలామంది అనుకుంటూ యుంటారు. అలా అనుకున్నా తప్పులేదు. ఇటువంటి పరిస్థితుల్లో భగవన్నామ స్మరణ తప్పితే ఇంకే మార్గము కూడ కనబడదు అని కూడా పెద్దలు చెప్పారు. అలాకాదు, నేను సహాయమందిస్తాను, అని చెప్పి మన గురువుగారు మనకు తన యోగ విధానాన్ని తెలియజెప్పటం గురించి మనకందరికీ తెలుసు. దానిగురించే రెండురోజులుగా మాట్లాడుకుంటున్నాం.

ధ్యానంలో నిమగ్నత ఎంతోకొంత కలుగుతూనే యుంటుంది అందరికీ. ఆ కలిగిన కొద్ది క్షణాలు మనకే తెలియని ఒక భావోద్రేకముతో ఉంటాము. కొన్ని సమయాల్లో అటువంటి ఉద్వేగము గూడా ఉండదు. సంయమనం ఉంటుంది. ఆ సంయమనాన్ని మనము కాపాడుకోవలసిన అవసరము ఎంతైనాయుంది. మనకిచ్చిన దశాదేశాలు మనము చూశామంటే అవన్నీ కూడ మనలో ఎంతవరకు

వివేకము, వైరాగ్యము, భక్తి, సరళత, ప్రార్థనావస్థ కలిగియున్నామో తెలియజెప్పుతాయి. ప్రతి యొక్కరు కూడ ఆ దశాదేశాలు మనస్సులో పెట్టుకొని ఎంతదాకా మనం వీటిని పాటించగలుగుతాము అనేదాన్ని బేరీజు వేసుకుంటూ ఉండాలి. మన లోటుపాట్లు మనకంటె యితరులకెక్కువగా తెలియదు. ఆది భౌతిక విషయంలోగాని, ఆది దైవిక విషయంలోగాని యితరులు మన గురించి ఎంతో కొంత చెప్పవచ్చును. వాళ్ళు మానవులే కావచ్చు, దేవుళ్లే కావచ్చు. ఆధ్యాత్మిక విషయంలో మన ఆత్మకు తెలుసు మనమెంత చేస్తున్నామని. అది సాక్షి. ప్రాణాహుతి ద్వారా మనకు గలిగే తోడ్పాటు మనకు భగవద్విషయంగా, భగత్పరంగా, గురుపరంగా పలు సందేశాలు అందిస్తూ యుంటుంది. ప్రబోధం ఎప్పుడూ యుంటుంది. వాటిని పాటించవలసిన అవసరం ఎంతైనాయుంది. వీలుపడదు. వీలు పడకపోవడానికి కారణాలు వెయ్యి. ముఖ్యంగా అలసత, నిర్లక్ష్యం, కొన్ని మనోవికారాలు సహజంగానే యున్నాయి మనకు. దీనికి తోడ్పాటు మన బంధుమిత్రులు. ధ్యానము చేస్తామని కూర్చునే సమయంలో ఎవరో రావచ్చు లేక వస్తారని చెప్పవచ్చు. సమయం తప్పుతుంది. నిలకడా తప్పుతుంది. ధ్యేయ నిర్ణయమని మనమెంత జెప్పినా అది అంత సులభంగా కుదిరే విషయం కాదు. స్కూలుకు పోయే పిల్లలు నీ ధ్యేయము ఫస్టుక్లాసురా, క్లాసులో ఫస్టుగా యుండాలిరా లేక యుండాలమ్మా అని జెప్పితే అలాగే అని జెప్పి వాళ్లు వాళ్లరీతిలో వాళ్లపాఠాలు చదువుకోవడము మనకందరికీ తెలుసు. మనం వాళ్ళకు ఏ నిర్ణయం జెప్పినా వాళ్ల నిర్ణయం వేరే.

అంటే వాళ్లకు స్కూల్లో ఫస్టు రావాలని యుండదా, అందరికంటే ఉన్నతంగా యుండాలనే భావన వారికుండదంటారా? ఉంటుంది. కానీ చదువు తప్ప యితర విషయాల్లో చాలా ఆకర్షణలు వాళ్లకు ఎక్కువ కనబడతాయి. మనమే ఆటలు కూడా వాళ్లకు ప్రోత్సహిస్తాము. మనమే వాళ్లకి మనము సినిమా చూట్టమేగాక నీవిది చూశావా లేదా అని అడుగుతాము. మనము అడగటమనేది మన పిల్లల విషయంలో అడక్కపోయినా యితర పిల్లల విషయంలో అడగటం సహజము. వాళ్ళకి వాళ్లస్కూల్లో స్నేహితులుగాని, సహాధ్యాయులు గాని అడగటం సహజమే. ఇవిగాక పుస్తకములు జనరల్ నాలెడ్జి పేరిట, ఇది చదివినావా, అది చదివినావా అని అడుగుతాము. వాళ్లకు పాఠ్య గ్రంథాల కంటే ఈ గ్రంథాలకు కాస్తంత ఆకర్షణ ఎక్కువ.

అలాగే ఆధ్యాత్మిక విషయంలో మనకు కూడా అటువంటి పరిస్థితే యుంటుంది. మనం సాధన చేస్తుంటాము. నీవు ఈ గుడికి పోయినావా అని యింకొకడడుగుతాడు. ఈ మంత్రం చేస్తే ఇంకా బాగుంటుందేమో చూడు అంటాడు యింకొకడు. నేను అక్కడికి పోయి వచ్చాను. ఆ నదిలో స్నానం చేసి వచ్చాను. పవిత్రమై పోయాను. నీవూ పోయిరా అంటాడు. కామోసు అనుకుంటాము. కాస్తంత లక్ష్యం తప్పుతుంది. ఒకరోజే కదా వీడితోపోయి వస్తాను అని ఈ రోజు అనుకుంటాడు. 5, 6 సంవత్సరాలకు ముందు ఇక్కడ ఒక ఉన్నతమైన వ్యక్తి మన సంస్థలో చేరడం జరిగింది. ఆ తర్వాత

ఆదివారంనాడు సత్సంగ్‌లో ఆయన వస్తారేమో అనుకున్నాను. ఆయన కనబడలేదు. వాళ్ల సతీమణీ కనబడలేదు. ఏమైందీ, వీళ్లు ఆతృతతో చేరినారు కదా! ఉత్సుకత చూపినారు కదా! ఏమైంది వీళ్లకి అనుకుంటూయుంటే ఆ తర్వాత బుధవారంనాడు కనబడి వాళ్లెవరో యోగ క్లాసుపెట్టినారు సార్ అక్కడికి పోయినాము అన్నారు. తప్పులేదు. మన వయస్సెంత? మన అనుభవమెంత? మనం ఎంతకాలం ఇంతవరకు వ్యర్థము చేశాము లేక ఉపయోగించు కున్నాము, ఇంకా మనకెంత సమయమున్నది, మనమేమి చెయ్యాలి అనేది నిర్ణయించుకుంటే ఎవరికి వాళ్లు సరైన నిర్ణయానికి వస్తారు. ఇది చూడకూడదా, అంటే అన్ని విషయాలు చూడమంటాను నేను. అన్నీ తెలుసుకోమంటాను. కానీ సమయముందా? అవసరమా? అనేది మీరు తెలుసుకోవాలి. మన సిద్ధాంతములో తప్పితే, మన మార్గములో తప్పితే, ప్రాణాహుతి ప్రసారమనే మాట లేదు. ఉంది సార్ అక్కడ, ఏమిటది? సత్యపాతము సార్. నిజమే, సత్యపాతము కూడా వుంది. సత్యపాతము ద్వారా ఎంతమంది ఆధ్యాత్మికంగా పురోగతి చెందినారు? అనే ప్రశ్న మనం వేసుకుంటే ఎంతోకొంతమంది దొరుకుతారు. ఎందుకంటే మంచి వారు మనలో మాత్రమే యుండరు. ప్రపంచములో అన్నిచోట్లా యుంటారు. కానీ ఆ మార్గంలో యిటువంటి ఒక ప్రసారం ఉందని చెప్పడమేదైతే చెప్పుతుంటారో అది ఎక్కడో ఏ వ్యక్తినుంచో, ఆకాశం నుంచో యితరత్రాగానీ వచ్చేవిగా యుంటాయి గానీ, ఒక సోదరుడి వద్దనుంచి మనతో సమానంగా కూర్చొని, మనతోకూడా సమానంగా పంచుకొని ఏ దివ్య

శక్తినైతే తన సాధన ద్వారా గురుకృప ద్వారా పొందుతాడో దాన్ని మనతో పంచుకునేటట్లు నాకు యింతవరకు తెలియదు, వాళ్లు ఉన్నతమైన వాళ్లు, ఆ ఉన్నతమైన వ్యక్తి ఏదో మనకు ధార పోస్తాడు, అది తీసుకోవాలి అనుకుంటాము.

ఏ ఒక్కరినీ అవమానించే ఉద్దేశము నాకు లేదు. ఉన్నది ఉన్నట్లు చెప్పాలి. ఇక్కడ ఉండేదేమిటంటే ఒక సోదరుడు గాని, సోదరిగాని మనతో కూడా తన అనుభవాన్ని తన ఆధ్యాత్మిక పురోగతివల్ల పొందిన ఒక శక్తిని మనతో పంచుకోవడము జరుగుతుంది. ఈ పంచుకోవడము ఎట్లా? మనం వివేకం పెరగాలనుకుంటాము. అస్తమానం ఏదో ఒక చిన్న పొరపాటు చేస్తూనే యున్నాము గదా! దీన్నుంచి ఎట్లా బయట పడాలి, అనే భావం మనకుంటుంది. సాధన చేసే ప్రతియొక్క వ్యక్తికి యుంటుంది. ఈ వంట తినకూడదని నాకు తెలుసు. ఇది తింటే నిద్ర వస్తుంది. తామసమని జెప్పినారు. అయినా నా రుచి అలాయుంది. దీన్ని ఎట్లా వదిలించు కోవాలో నాకు తెలియదు అనేది ఒక ఆధ్యాత్మిక ప్రశ్నయే. ఎందుకంటే మీ ఆత్మైక విషయమది. ఎంతవరకు మనము నియంత్రణ చేసుకో గలుగుతాము అన్నప్పుడు, నేనుగాని మీతో ఇది మీ యొక్క నిర్ణయము. మీరు వదిలించుకోవాలి, మీకు మీరే శ్రమపడాలి అని చెప్పితే, మీకు తోడ్పాటు యిచ్చే వ్యక్తిని నేను కానవుతాను. సలహాయివ్వడము సులభమే. సలహాలు ఉచితమే. ఉచితమను మాటకు రెండు అర్థాలున్నాయి. సరియైనది అను ఒక అర్థము. ఖర్చులేనిది ఇంకో అర్థము. సలహాలు

చెప్పుతూనే యుంటాము. ఉచితమే. కానీ మీకు తోడ్పాటు జరుగుతుందా? అనే ప్రశ్న వచ్చినపుడు మీలోయున్న ఈ కష్టాన్ని మీరు చెప్పినపుడు ఆ వ్యక్తిగూడా ఈయనకు ఈ జిహ్వా చాపల్యము తగ్గాలి అనే ఒక సూచన గాని యిచ్చారంటే ఆయనకూడా సంకల్పం చేశారంటే మీ సంకల్పానికి ఆయన సంకల్పం తోడ్పడి మీరు దాన్నుంచి బయటపడే అవకాశాలు యెక్కువవుతాయి. ఒకరికి ఇద్దరు యిబ్బడి. మన ప్రయత్నము కంటే, మన ప్రయత్నముతో కూడా యింకొకరుంటే తప్పకుండా ఎంతోకొంత కార్య సాఫల్యము జరుగుతుంది. ఒకసారి చెప్పాను, పోలేదు సార్. ఇది అయ్యే పనిగా కనబడుటలేదు. ఒకరోజులో అలవాటు రాలేదు. మనమెంతో సంకల్పము చేసి ఇన్ని సంవత్సరములు దాన్ని ఒక రుచి క్రింద మనము పెంచుకున్నాము. ఎంత గట్టిగా మనము పెంచుకున్నామో అంత గట్టిగా అది యుంటుంది. ఇక్కడ ఏదో ఒక అద్భుతము జరిగి యిది వెళ్లిపోతుందనుకుంటే మాత్రము అటువంటిది ప్రాణాహుతి వలన రాదు. వివేకం పెరగాలి. అనవసరంగా నేను **టి.వి.** సినిమాలు చూస్తూ యుంటానండి, దాన్నుంచి నాకు ఉత్సుకత తగ్గటంలేదు. అస్తమానం యిటువంటి ఇంద్రియ గ్రాహ్య విషయాలపైనా మనస్సు పోతుంటుంది. మనస్సు చంచలంగానే యుంటున్నది. స్థిరం చేసుకోవాలని నాకు అనిపిస్తుందండీ. కానీ సంకల్పం కుదరటం లేదు. చేయలేక పోతున్నాను. నా సంకల్పము లేదు దానికి, సహాయం చేస్తారా, అంటే సహాయం చేసే అవకాశాలుంటాయి. అంటే నేను చెప్పేదేమిటంటే ఈ పద్ధతంతా కూడా ఆచరణ పూర్వకముగానే

మనం మాట్లాడాలి. మనం మనయొక్క పురోగతిని మనయొక్క సంకల్పం చేతనే చేసుకోవాలి. ఆ సంకల్పానికి మరొక సంకల్పం తోడ్పాటవుతుంది.

ఇది మంచిది గాబట్టి భగవంతుని సంకల్పం కూడా మనకు తోడ్పాటవుతుంది. సాధన అనేది తీవ్రంగానే మనము చేయడమంటే తలక్రిందుల నిలబడి, పస్తులుండి, అటువంటివి చేయనవసరం లేదు. దృఢసంకల్పం చేసుకోవాలి. సంకల్పం ఇప్పుడు నిర్వీర్యం అయిపోయింది. ఎందుకలా అయిపోయిందంటే పలువిషయాలు మనముందుండి, ఇది ఇటు వస్తారా, అటువస్తారా అని మనలను అస్తమానం లాగుతూనే ఉంది. ఒక సూపర్ బజార్ దగ్గరకు పోతే ఏం కొనాలో మనకు తెలీదు. ఒక హోటల్‌లో పోయి కూర్చుంటే ఏం తినాలో మనకు తెలీదు. **టి. వి.** ముందు కూర్చొంటే 65 చానెల్స్, 70 చానెల్స్, 100 చానల్స్, ఏది చూడాలో మనకు తెలీదు. ఒక సెకండు ఇది, ఒక సెకండు అది, నిరంతరం చంచలంగా మారుస్తుండేది కూడ నేను చూసాను. ఏదో ఒకటి చూడండయ్యా ఇది ఎందుకిలా యిన్ని మారుస్తుంటారని కూడా చెప్తుంటాను నేను. కానీ అది వీలు పడదు. ఎందుకు వీలుపడదంటే మన మనస్సలా వుంది. యిప్పుడు మన బుద్ధి అంత చంచలమైంది. ఎవరు పెంచుకున్నారీ చంచలత్వం? మనం. ఏదో ఒక విషయం చూడండి. అది నీచమైనా గాని సరే. అది ఒకటే చూడు. మంచిదే. ఎందుకంటే ఏకాగ్రత కుదిరింది కదా. దాని నుంచి బయట పడచ్చు మనం. ఇప్పుడది లేదు. ఆ స్థితిలో

మనం లేము. నిలకడగా ఒక వస్తువును చూడడమనేది మనమెప్పుడు చేయలేక పోతుంటాము. సాధనలో చెప్తుంటారు. ఇతర సిద్ధాంతాల్లో నేరుగా కూర్చొని ఒక అంకెపైన గాని, ఒక అక్షరంపైన గాని, ఒక బిందువుపైన గాని, ఒక జ్యోతిపైన గాని, ధ్యానం అలా కుదుర్చుకో అంటారు. దానికి వెయ్యి మాటలున్నాయి. సాంకేతిక పదాలు వుపయోగించినంత మాత్రాన అది మీకు అర్థమయ్యేది గాదు, నా కర్థమయ్యేది గాదు. దానికి వెనకనున్న మాట యిది. ఏకాగ్రవృత్తి రావాలంటే ఇలా సాధన చేయాలంటారు. మనం ఎంత చేసినా మనకు కుదరటం లేదు. దానికి తోడ్పాటు వుంటుంది, ప్రాణాహుతి ద్వారా. ప్రాణాహుతి ఏం చేస్తుందని అంటే ఇంకో వ్యక్తి అటువంటి దృఢ సంకల్పం కలిగి వున్నాడు గాబట్టి దాని వెనకల నాకు సహాయం చేయాలనే ఒక సంకల్పం ఆయనకు వుంది గాబట్టి ఇతరత్రా అతనికి నా దగ్గర నుంచి కాంక్షించే విషయాలు ఏమీ లేవు గాబట్టి పూర్తిగా నన్ను సోదర భావంతో నాకు సేవా భావంతో పని చేస్తున్నాడు గాబట్టి దానికి భగవంతుడి తోడ్పాటు గూడా వుండి లాలాజీ గారి కృప కూడా వుండి మనయొక్క సాధనకు వుపయోగపడుతుందనేదే ప్రాణాహుతి యొక్క మూల సూత్రం.

దీని నుంచి మనకు పరిపూర్ణంగా లబ్ది పొందాలనుకుంటే మాత్రం మనం మనయొక్క మానసిక స్థితిని విశ్లేషణ చేసుకుంటూ వుండాలి. దానికి తోడ్పాటు మీ డైరీ. డైరీలో ప్రతి రోజు తెలుగులోను, ఇంగ్లీషులోను, బాబూజీ గారి సందేశం ఇవ్వడం

జరిగింది. మీరందరూ కూడా చూసారు. భావాలు విపరీతంగా తిరుగుతూ యుంటాయి. నాకు ఎన్నో భావాలు వచ్చాయి. నిజమే. ఎటువంటి భావాలు వచ్చాయి? నీ గురించి వచ్చాయా? ఇతరుల గురించి వచ్చిందా? నీవు చూసిన సినిమా గురించి వచ్చిందా? నువ్వు నిన్న కొట్లాడుకున్న వాటి గురించి వచ్చిందా? లేక నీ సాధనగురించి వచ్చిందా? ఏమిటో ఎవరికీ అర్థం కాదు. చాలా ఆలోచనలు వచ్చినాయండి. ఆ మాటకు అర్థం లేదు. దాన్ని విశ్లేషించుకోండి. అది ఏమిటో చెప్పండి నాకు చెప్పవలసిన అవసరం లేదు. మీకు మీరు చెప్పుకోండి. మీరు వ్రాసుకోండి. మీయొక్క లోపమో లేక మీయొక్క గొప్పతనమో మీకే తెలుసొస్తుంది. ఈ రోజు నిలకడగా నాకు వేరే భావములు లేకుండా బాబూజీగారిపైనే మనస్సున్నదండీ, లక్ష్యముపైనే వుండినదండీ, నేనీపని చెయ్యాలి అనేదానిపైన దృఢ సంకల్పముతో నాకు ఏకాగ్రవృత్తి కుదిరిందండీ. ప్లస్ మార్కులలోనికి వచ్చింది. మీకు మీరే చెప్పుకోగలుగుతారు మీరు పురోగతి పొందినారని. భక్తి భావనతోనున్నాను ఈ రోజు, అని వ్రాసుకోవడంతోటే భక్తి భావం యింకాస్త పెరుగుతుంది. భక్తి భావం వుంది కదా అని చెప్పేసేసి వ్రాసుకోక పోవడంతోటే అలసత కనబడుతోంది. భగవంతుడు నీకిచ్చిన ఆ ఒక్క బహుమతిని నిర్లక్ష్యం చేయటం జరుగుతున్నదని మాత్రం మనవి చేసుకుంటున్నాను. నిర్లక్ష్యం చేయకండి. మీలో లోపాలు కనబడినప్పుడు కూడా అది కూడా బహుమతే. అది కూడా భగవంతుడు మీకిచ్చే ఒక జ్ఞానమే. ఈ తప్పుందిరా అబ్బాయి, దీన్నుంచి బయటపడు అని

చెబుతున్నాడు. తెలుసుకో. దాన్నుంచి బయటపడే ప్రయత్నం చేయి. నేను లేవలేక పోతున్నానని ఏడవకు. లేచే ప్రయత్నము చేయి. ఈ రోజు నీవు లేవలేదు. 5 గంటలకు లేవాలి. నీవు లేవలేదు. 6 గంటలకు లేవాలి. నీవు లేవలేదు. ఎందుకంటే ఏ సమయములో లేవాలనేది నేను చెప్పలేను. వృత్తి రీత్యా కొంతమంది ముందు లేవవచ్చును. కొంతమంది తర్వాత లేవవచ్చును. వీలైనంత వరకు ప్రాతః కాలములో లేవడమనేది ఒక నియమము. దాని వెనకలయున్న ఫిలాసఫీ ఏదో, సిద్ధాంతమేమిటో మనము మాట్లాడుకున్నాము, రెండు రోజులుగా. నాకు వీలు పడదు. నేను ట్రైనులో కండక్టరు. రాత్రి నేను ట్రైనులో పోవాలి. ఎట్లా? నిజమే. అటువంటి విషయంలో ఇది చెల్లదు. దానికి తగినట్లే వాళ్లు మలుచుకోవలసి వస్తుంది. కానీ ఎప్పుడో ఒకప్పుడు నిద్రపోతాము. ఎప్పుడో ఒకప్పుడు లేస్తాము. లేచినప్పుడు వెంటనే ఈ పని చేస్తే చాలా బాగుంటుంది. సాధారణంగా అందరి విషయాల్లో కొన్ని ఆదేశాలు పరిపూర్ణంగా చెల్లుతాయి, కొన్ని చెల్లవు. నేను పలుచోట్ల చూసాను. వారందరికీ ఇదే సలహా చెప్పాను. ఎప్పుడో ఒకప్పుడు నిద్రపోతావు. ఎప్పుడో లేస్తావు. లేచినప్పుడు చేయి, అన్నాను. లేవలేక పోతున్నాను. వ్రాసుకో. లేవాలని నిర్ణయం చేసుకో. కుదరలేదు సంకల్పము. సరే. ఎవరి దగ్గర మీరు వ్యక్తిగత సిట్టింగుకు పోతారో ఆయన దగ్గరకు పోయినప్పుడు ఇలా యుందండీ నా పరిస్థితి, దీనికి కాస్త నాకేమైనా సహాయము చేస్తారా అని అడగండి. చెప్పుకుంటే నామోషి అని చెప్పుకోకపోతే నష్టపోయేది మనమే. సాధనలో తొడ్పాటు ఉంది

అనుకున్నప్పుడు కోరకపోవడము కాస్త అవివేకమే. కాస్త దీన్ని గ్రహించండి. సహాయము చేయడానికి పలుమంది యున్నారు. ఈ డైరీ వ్రాయడములో ఉద్దేశమేమిటంటే రెండు విధాల వుంది. వ్యతిరేక ఆలోచనలు వచ్చినప్పుడు, వ్యతిరేక అంటే సాధన పరంగా మనకు అనుకూలముకాని విషయాలు వచ్చినప్పుడు అదికూడా భగవంతుడు మనకు చెప్పినదనే మనము తెలిసికోవాలి. దాన్ని మార్చుకొనే పరిస్థితికి తోడ్పడుతుంది. ఇంకొకటి, సానుకూలంగా వచ్చిన అనుభూతులున్నాయి చూశారా, దాన్ని వ్రాసుకోవడంలో ఉన్న ఉపయోగము ఏమిటంటే, మనయొక్క సంకల్పము స్థిరపడుతుంది. నేనూ ఈ పని చేయగలుగుతా నని వస్తుంది. ఒకసారి 60 మార్కులు తెచ్చిన అబ్బాయి రెండోసారి 60 మార్కులు తెచ్చే ప్రయత్నము తేలికగా చేస్తాడు. ఒకసారి 90 మార్కులు తీసుకొచ్చినవాడు రెండవసారి 90 వచ్చే ప్రయత్నము చేస్తాడు. ఒకసారి క్లాసులో ఫస్టు వచ్చినవాడు రెండోసారి ఫస్టు వచ్చే ప్రయత్నము చేస్తాడు. ఇదే ఇక్కడ మనము నేర్చుకొన్న విషయము. విద్యలో మనము నేర్చుకొనే విషయమేమిటంటే మనమేదైనాగాని చేయగలిగినపుడు అది వ్రాసుకొని మనము చూచుకుంటే దాన్ని పదిమంది గాని అర్థము చేసుకుంటే వాళ్లకు కూడా మనలను చూచి స్పందించి అతడు మంచోడవుతున్నాడు అనే భావనగాని మనకుగాని కలిగించినారంటే ఒకరు చెప్పవలసిన అవసరంలేదు. వారి మాటల్లో గాని చేతల్లోగాని కలిగించినారంటే అదే మనకు తోడ్పాటు అవుతుంది. ఇది మీరు చెప్పుకుంటేగాని జరగని విషయం. ఆధ్యాత్మిక విషయం కదండీ

ఒకరికి చెప్పుకోవలసిన అవసరమేముంది, నా మనస్సులోనే నేను పెట్టుకుంటాను. నేరుగా భగవంతుడికే చెప్పుకుంటాను. నిజమే. ఆ మాట కూడా చెప్పాము. ప్రార్థన చేసేటప్పుడు మన యొక్క కష్టాలు ఏవైతే యున్నాయో దాన్ని మనం తీర్చుకోలేక పోతున్నామో, ఇతరులు మనకు సహాయపడలేరనే ఉద్దేశములో మనం వున్నామో అప్పుడు భగవంతుడితో చెప్పుకోవడమనేది తప్పకుండా జరుగుతుంది. కానీ అక్కడొక చిన్న విశేషముంది. లోపాలు చెప్పి ఆయనకి ఒక విధమైన శోకంతో నేనేమీ చెయ్యలేను, నేను నిర్వీర్యుణ్ణి అని చెప్పి ఏడ్వడముంది చూసారా, అది సాధకుడు చేసే పని కాదు. లోపాలున్నాయి, నేను దిద్దుకోదలచుకున్నాను. ఇదీ నా పద్దతి, నాకు సహాయపడు. నేనీ తప్పులిక చేయను. దృఢసంకల్పము చేసుకున్నాను. ఈ పద్దతివుంది నాకు తోడ్పాటు చేయమని చెప్పు. తప్పకుండా భగవంతుడు తోడ్పాటు చేస్తాడు, గురువు చేస్తాడు, స్నేహితుడూ చేస్తాడు, సోదరుడూ చేస్తాడు. అలాకాకుండా తప్పుచేసి తప్పుచేసినామని చెపుతూ అదేపని తిరిగి తిరిగి చేస్తూ, చేసిన తప్పులనే చేస్తూ నిర్వీర్యుణ్ణి, చేతగాని వాణ్ణి అనే వాడేమాత్రం సాధకుడు కాలేడు. శ్రద్ధ అనే అధ్యాయములో పూజ్య బాబూజీ గారు వ్రాస్తూ ఏమంటారంటే అన్నిటికంటే ముఖ్యమైన నమ్మకం నీపైన నీకుండాలని. మొదటి నమ్మకమది. నా చేత కాదనుకున్నవాడు సాధన చేయడు. నాకు చేతనౌను అనుకున్నవాడు చేస్తాడు. చేతనౌను అని అనుకోవడంలో తన అహంకారమనే మాట లేదు. మనయొక్క సామర్థ్యము మనకు తెలుసుకోవడమనేది వివేకం.

వివేకాన్ని అహంకారం క్రింద ఎవ్వరూ చెప్పరు. అలా అనుకోరు. వివేకం ఉన్నవాడు అనుకోడు. ఈ నమ్మకంతో మనం చెయ్యాలి. చేసినప్పుడు మీరు డైరీ వ్రాసుకోడములో ఉద్దేశము చెప్పాను. డైరీలో Evaluation Sheet కాకుండా ఈ నెలలో నాలోపాలేమిటి? ఈ లోపాలనెట్లా దిద్దుకోవాలనేది కూడా ఏమి Plan of action వ్రాసుకోవాలో అక్కడ వ్రాసుకోండి అన్నాము. సంవత్సరాంతం తరువాత నాయొక్క స్థితి ఎలా వుంది? నాకోపం ఎంతలో వుంది? నా తాపం ఎంతలో వుంది? నా కోరికలెలా వున్నాయి? నా ప్రవర్తనలెట్లున్నాయి? బంధువులతో ఎట్లున్నాయి? ఇంట్లో ఎట్లున్నాను, ఆఫీసులో ఎట్లున్నాను, స్నేహితులతో ఎట్లున్నాననేది కూడ వర్గీకరించి ఒక చిన్న పట్టిక ఇచ్చాము. వేసుకోండి. లెక్కేసుకోండి. సంవత్సరాంత మిచ్చినది కాబట్టి సంవత్సరీకమే చేస్తానంటే తప్పది. మాసికాలు కూడా చేయండి, వీలైతే వారం గూడా చేయండి. అస్తమానం బేరీజు వేసుకోండి. అది వివేకం. ఏదో వచ్చేస్తుంది, ఆకాశం నుంచి దిగిపోతుంది నాకు అని అనుకుంటే మాత్రం దిగదు. దిగేది దిగుతూనే ఉంది. నిరంతర ధార జరుగుతూనే ఉంది. ఒకసారి సరిగా పరిచయము అయిన మనిషికి భగవంతుని అనుకోవడంలో ధ్యానం చేసేటప్పుడు వాళ్లకి ఈ అనుభవము ఏదైతే ఉందో, నేను ఉన్నాను అనే నమ్మకం కలిగించే ఒక ప్రసారం ఏదైతే ఉందో అది మనం ప్రతి ఒక్కరూ అనుభూతి చెందుతున్నాం. మనకు వ్య క్తిగతంగా తెలుసు. తెలిసిందాన్ని కాస్తంత ఎక్కువగా మననం చేసుకొని, అయ్యా! నా తోడ్పాటు ఉంది నా చేతగాకపోతే

పోయిందిగాని ఆయన ఉన్నాడు గదా నేను చేస్తాను అనే ఒక దృఢ సంకల్పం పెంచండి. సంకల్పబలాన్ని పెంచుకుంటేగాని యోగం కుదరదు. సంకల్పబలం పెంచుకుంటే గూడా అహంకారమా అనేది శుష్క వేదాంతం. సాధన చేయగోరని వారు చెప్పేమాట. దీన్ని నేర్చుకోండి. దీన్నుంచి బయటపడండి. అప్పుడు మీకు ఈ సిద్ధాంతంలో వున్న ప్రయోజనము వస్తుంది. వీటన్నిటికంటే ముఖ్యంగా ఒకటుంది. 'ఎ' మరియు 'బి' బిందువులపైన ధ్యానము ఎన్నిసార్లు చెప్పుకున్నా చాలదు. నా స్వానుభవం కూడా అదే. చాలా రోజుల వరకు మనకు కుదరదు అనుకుంటాము 'ఎ' పైన చేసామని, 'బి' పైన చేసామని. 'ఎ' పైన చేసేటప్పుడు కావలసిన అనుభూతి వేరే. ఆ ఆలోచన అలా ఉందా? ప్రపంచంలో వున్న వాళ్ళందరూ కూడా నా సోదర సోదరీ మణులే. సౌభ్రాతృత్వంతో వాళ్ళందరూ కూడా భగవంతునివైపు ప్రేమ పెంపొందించుకుంటున్నారనే భావన నిలకడగా మిగిలిందా. దానిపైన ఉంటుంది 5 నిమిషాలు. ధ్యానంగాని ఆ భావనపైన చేస్తే 5 నిమిషాలు బాగుంటుంది. మనం కూర్చునేటప్పుడు 5 నిమిషాల ప్రకారం యిది చేస్తున్నానని కూర్చొన్నా ఆ భావన మాత్రం మనకు కుదరదు. కుదరదు అనేది వాస్తవం. మొదట్లో అంతే పరిస్థితి. తర్వాత మెలమెల్లగా కుదురుతుంది. అది మన ఎదుగుదల బట్టి యుంటుంది.

ఉదయము గూడా మాట్లాడుకున్నాం. ఇతరులకొరకు మంచి

సంకల్పం ఉండాలి. ప్రపంచంలో వున్న వాళ్లందరి యెడల మనకు మంచి సంకల్పము ఉండాలి. వాళ్లు బాగుపడాలనే ఒక స్థిర నిర్ణయం మన మనసులో ఉండాలి. ఆశ, ఆకాంక్ష గాదు. ఆశయం గావాలి. ఉదయము ధ్యానము చేసేటప్పుడు 'బి' బిందువుపైన మనం సరిగాగాని ధ్యానం చేసుకుంటే, ఏదైతే మనలను నిర్వీర్యపరుస్తుందో సంకల్పాన్ని లేకుండా చేస్తుందో, అది పోతుంది. కానీ అది చెయ్యం. చేసామని మభ్యపెట్టుకుంటూ వుంటాము. ఇవన్నీ సాధారణంగా అందరికీ జరిగే పొరపాట్లు. స్కూల్ నోట్‌బుక్ ఇచ్చి, దానిలో రూలుగీతలు ఉండవు. రూలుగీతలు గీసుకొని వ్రాసుకొని రారా అంటే, అవి లేకపోయినా గాని తిన్నగా వ్రాస్తాను గదా అనే రకాలు మన పిల్లలు. మనమూ అదే పని చేసాము, చిన్నప్పుడు. అదే ఇక్కడా జరుగుచున్నది. రూలు గీసుకోకుండానే చేస్తున్నాము. నేనెందుకు చెప్తున్నానంటే సామీప్యం ఉంది ఈ రెండింటికి నడుమధ్య. మన విద్యా విధానంలో ఎట్లా నేర్చుకున్నామో దాన్నే ఇక్కడా చేస్తున్నాము. సాంకేతిక విద్యలో మనము ఎట్లున్నామో ఆధ్యాత్మిక విద్యలోనూ అంతే. సాధారణ విద్యలో ఎట్లా వున్నామో ఆధ్యాత్మిక విద్యలోనూ అంతే. ఇదే జరుగుతున్నది. ఎందుకూ? మన మనసు దానికి అలవాటుపడింది. కళ్లెం లేని గుర్రం. కట్టండి. నేను కోతి అనటం లేదు. గుర్రం అంటున్నాను. వేగంగా పరిగెత్తగలుగుతాం. సాధారణంగా కోతులు ఏవీ సాధించవు. ఒక హనుమంతుడు తప్పితే. ఎవరో వాలి, సుగ్రీవుడు కథ వినవలసివస్తుంది. మనకు తెలిసిన కోతులు ఏ పని చేసినా నాశనమే. గుర్రాలు చేస్తుంటాయి సాధ్యమైన

విషయాలు. మన మాట కూడా horse power యే. ఎన్ని horse power అంటాము. అంటే అది అర్థమైన విషయము. మనలో వున్న శక్తి నియంత్రించగలం. మనం ఉపయోగించగలుగుతాము. కళ్లెం వేయండి. కళ్లెం వేయడంలో కష్టముంది కాబట్టి సహాయం తీసుకోండి. చాలా మంచి వ్యక్తులు కొంతమంది నాకు తెలుసు. మంచివారు. చాలా సదుద్దేశం వున్నవారు. వ్యక్తిగతంగా వాళ్ల అలవాట్లు మాత్రం చాలా దౌర్భాగ్యమైనవే. మాటలు మాత్రం చాలా బాగుంటాయి. ఏమయ్యా, మంచి మాటలు చెప్తున్నావు గదా. మంచి సిద్ధాంతం చెప్తున్నాను. సాధన చెయ్యవయ్యా అంటే నీ దగ్గరకు రావడం కష్టం నారాయణ నాకు, ఎందుకయ్యా? ఎందుకు రావు? అది సరే నీకన్నీ తెలుసు కదా. నేనన్నీ perfect అయి వస్తానంటాడు. ఏ ఒక్కరు కూడా perfect అని చెప్పుకొనే స్థితిలో లేము. అదే మన plus point. ఎందుకంటే ఇతరులతో పంచుకోవాలంటే, ఆయనలో కూడా ఈ లోపం వుంది, అని ధైర్యంగా పోయి మాట్లాడగలుగుతాను. perfect అయిపోయినాడనుకో ఆయన దగ్గరకు ఎవరు పోతారయ్యా. ఆయనేదో చెప్తాడు. ఆయనను చూస్తే భయం మాకు. మాకొద్దులే అంటాడు. మీలో మీరు మాట్లాడుకుంటారు. ఎందుకు మాట్లాడుకుంటారు? మాట్లాడుకుంటారు ఈ లోపాలున్నాయని. ఎవరైతే శిక్షకులని ఉన్నవాళ్లలో గొప్ప అనే భావం మనకు వుండి, వాళ్ల దగ్గరికి పోకపోతే మాత్రం నష్టపోయేది మీరే. వాళ్లూ నష్టపోతారు. ఎందుకంటే సేవ చేయడానికి అవకాశమిచ్చేవాళ్లు మీరు. అందువల్ల వాళ్లూ మీ యెడల కృతజ్ఞతా భావంతోనే వుండాలి. అదే

ఈ సిద్ధాంతంలో చాలా ముఖ్యమైన విషయం. మీరూ వాళ్ల దగ్గరకు చనువుతో పోవాలి. అప్పుడు మన సాధన తప్పకుండా ఇంతకంటే ఇంకాస్త బాగుంటుంది. ఇప్పుడు బాగలేదని కాదు నేను చెప్పడం. చాలా బాగుంది. లేకపోతే మనం ఇక్కడ కూర్చొని ఈ సమయంలో ఇన్ని మాట్లాడం. వెయ్యి పనులున్నాయి మనం చెయ్యడానికి. వెయ్యి పనులు మన సోదరులు చేస్తున్నారు. వెయ్యి పనులు మన స్నేహితులు చేస్తున్నారు. ఇక్కడ కూర్చొని మనం చెప్పే మాటలు ఎవరూ వినటం లేదు. అంటే మనం కాస్తంత ఎదిగినాం. కాస్తంత వివేకం మనకు వచ్చింది. కాస్తంత వైరాగ్యం వచ్చింది. కాస్తంత భక్తి వుంది. కాస్తంత సాధన చేయాలనే కోరిక వచ్చింది. దీన్ని పెంచుకోవాలి. ఎందుకు పెంచుకోవాలి? ఉదయము చెప్పాం. ఈ బంధంనుంచి బయట పడాలి. ఇదేమైనా చెడ్డదా. లేదు, చాలా మంచిది. ఒకరికొకరు తోడ్పాటు చేసుకొని బ్రతకొచ్చు. సంతోషంగా బ్రతకొచ్చు. ఎప్పుడైతే మనం సంతోషంగా ఇక్కడ మనం ఒకరికొకరు తోడ్పాటు చేసుకుంటూ వుంటామో అప్పుడు మనం మన బాధ్యత చేసిన వాళ్లమవుతాం. బాధ్యత అయిపోయిన తరువాత రమ్మని చెప్తాడు ఏ యజమాని అయినా. చెయ్యలేదనుకో, ఇంకొకసారి పోయి చెయ్యి అంటాడు. జన్మ రహస్యమది.

మనం చెప్పిన పని ఇక్కడ సంతోషంగా వుండి, ఆయన గొప్పతనంగాని పదిమందికి మనం చెప్పినామంటే మనకు జన్మ రాహిత్యం వచ్చినట్లే. ఎందుకంటే తిరిగి ఎందుకు పంపిస్తాడు

నన్నిక్కడికి? నేను తిరిగి వచ్చానంటే పని చెయ్యలేదని. పని చేయకపోతే పోరా పోయి చేసుకురా ఇంకొకసారి అంటాడు. జీవిత పాఠాలు నేర్చుకో అంటాడు. జీవిత పాఠాలు ఒక్కటే, సంతోషంగా ఉండడమే. సేవ, త్యాగమే సంతోషానికి మార్గం. దానికి తోడ్పాటు పడేదే ఈ సిద్ధాంతం. మనలో గురువులెవ్వరూ లేరు. మనలో శిష్యులూ ఎవ్వరూ లేరు. మనలో సోదరీసోదరులే వుండేది. ఏ గురువైతే గురువని అనుకుంటున్నామో ఆ రామచంద్రుని చైతన్యం గురించి ఈ రోజు ఉదయము చెప్పాను. అది వ్యక్తి గాదు. ఒక విశిష్టమూర్తిత్వం. దాన్ని అనుభవించండి. అనుభవిస్తూనే వున్నాం. ఇదేం మాట. అనుభవించాం గదా అనుభవించాలంటారేంటి? నిరంతరం అనుభవించండి. ఎప్పుడూ మననం చేసుకుంటూ ఉండండి. ఇంత సహాయం చేస్తున్నాడు గదా ఆయనకు తగినట్లు నిన్ను మలుచుకోమని చెప్పండి. అప్పుడు నీ జీవితము మలుచుకోవడమనేది దానంతటదే వస్తుంది. అరగంట మాత్రం చేసి, ఒక గంట మాత్రం చేసి, గంటన్నర చేసేవాడొకడు, 45 నిమిషాలు చేసేవాడొకడు, 5 నిమిషాలు చేసేవాడొకడు. ఇట్లా వద్దు, ఆయన చెప్పినట్లు చేద్దాము. చెప్పింది పాటించాలి. ఆ క్షాళన చేసుకోండి. మలినాలు వదిలించుకోండి. కల్మషం వద్దు. మనసులో కల్మషం వద్దు. కాలుష్యమనేది కల్మషమే. ఇతరుల యెడల మనకు జుగుప్స, ఈర్ష్య, అసూయ, ఇవి కల్మషాలు. దాన్ని క్షాళన చేసుకొంటేగాని పోదు. క్షాళన పలువిధాలని గూడా చెప్పాను. ప్రతిభావంతంగా చేసుకోండి. మీ డైరీలు చూస్తే ఎవరైనా గాని, ఆహా

ఇటువంటి భక్తుడు గొప్ప వ్యక్తి వున్నాడా అని చెప్పాలి. ఇతరులు మిమ్మల్ని చూడడంతోటే ఓహో ఇటువంటి మనిషి వున్నాడు. వీళ్ల గురువు ఎవరయ్యా అని అడగాలి. రెండు విధాలుగా చెప్పవచ్చు. నేను ఆఫీసులో పనిచేసేటప్పుడు కొంతమంది సరిగా పనిచేసేవారు కారు. నీకెవరయ్యా పాఠం చెప్పింది అని అడుగుతారు. ఆ మాట మన గురువుగారికి రానివ్వకండి. నీ కెవరయ్యా సిద్ధాంతం చెప్పింది అని ఆ మాట రానివ్వకండి. దాన్నించి కాస్తంత ఆయన్ని కాపాడండి. మిమ్మల్ని కాపాడడానికి ఆయన సిద్ధంగా వున్నారు. మీరు ఆయన్ని కాపాడమని నేను కోరుతూ విరమించుకుంటున్నాను.

* * *

**ఆధ్యాత్మికత మరియు మతము**

**రెండింటికిని (సాకార నిరాకార భావములకు) అతీతమయినప్పుడే ఉన్నత ఆధ్యాత్మిక స్థితులను పొందుట సాధ్యమగును. వాస్తవముగా మతము ఎక్కడ అంతమగునో అక్కడే ఆధ్యాత్మికత మొదలగును. ముక్తి మార్గమునందు మతము ప్రారంభదశ మాత్రమే. ఆ మార్గముయందు అడుగుపెట్టిన వాడు మతపరిమితులకు అతీతుడైనట్లే. మతముయొక్క అంతిమమే ఆధ్యాత్మికత; ఆధ్యాత్మికతయొక్క అంతిమమే సత్‌తత్వము; సత్‌తత్వము యొక్క అంతిమమే వాస్తవ అనంతానందము. అదియును గతించిన మీదటనే గమ్యస్థానము చేరుదుము.**

\- పూజ్య బాబూజీ మహారాజ్

# Determination

**- Pujya Babuji Maharaj**

What I want is that all of you rise as sun of spirituality!
But how is it possible?
When you do not let the shadow of earth eclipse the sun

And when that is possible?
When you orbit in such a way as your movement be direct.

How to find this orbit?  How to move direct?
By keeping the destination in full view.

How to remember the destination?
By becoming one with it

And when can a person be one with that?
When you lose yourself.

And how to lose oneself?
By bearing no other thought in the heart than that

And how is that possible?
By practice

How practice is possible?
Through love and interest.

How love and interest can be engendered?
By remembering constantly.

And how constant remembrance be cultivated?
Through determination.
How determination is possible?
When we gird up our loins to sacrifice our pleasures and to shake off idleness.

# INSTITUTE OF SRI RAMCHANDRA CONSCIOUSNESS
# HYDERABAD, TELENGANA

## TRAINING PROGRAMME

Institute of Sri Ramchandra Consciousness, Hyderabad is conducting free Training Programme for those who are interested in Pranahuti Aided Meditation for consecutive two days on Second Saturday and Second Sunday of every month. The training programme will be conducted at "IMPERIENCE" training centre. Those who are interested may contact over telephone or log on to our website www.sriramchandra**.in** for registrations.

## IMPERENCE

**Centre for reaserch and Training in**

**Pranahuti Aided Meditation**

5th Floor, Laxmi Paza, Entrenchment Road,

East Marredpally, Secunderabad – 500 026

Ph: 040 - 27731223

One of the essentials in the making of a man engaged in spiritual pursuit is moderation. It is a very wide term and covers every phase of human activity. It means balance in all senses and faculties, nothing more or less than what is naturally required at the time for any specific purpose without its slightest impression on the mind. Generally, today, we find moderation disturbed in almost all cases. The reason mainly is that we attach undue importance to whatever thing comes to our view and we strengthen it by the force of our thought with the result that it grows stronger over all others. We cultivate this habit and apply it to different things with varying intensity. The result that follows is nothing but disturbance and mental conflict and it is the root cause of all our troubles and miseries. Realization is not possible unless moderation and balance are restored. It corresponds closely with the very real thing which existed at the time of creation, when everything was in a perfectly balanced state.

- **Pujya Babuji Mharaj**